ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్, తెలంగాణ రాష్ట్రాల్లో - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వివిధ రైల్వే ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.
2. షెడ్యూల్డ్ తెగలతో సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు చెప్పారు.
3. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈరోజు మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని పేల్చివేయడంతో డ్రైవర్ తో సహా ఎనిమిది మంది జవాన్లు మరణించారు.
4. దేశ ఉత్తర ప్రాంతంలో రానున్న 3, 4 రోజులలో దట్టమైన పొగమంచు అలుముకుంటుందని, వాయువ్య ప్రాంతంలో ఈరోజు ఉరుములు, వడగళ్ళతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ హెచ్చరించింది.

-------

**DAY PM - RAILWAY PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు జమ్మూ కాశ్మీర్లో వివిధ రైల్వే ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే కొత్త జమ్మూ రైల్వే డివిజన్‌ను ప్రారంభించారు. ఈ రైల్వే డివిజన్ వల్ల జమ్మూ కాశ్మీర్, ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుంది. ఇందులో పఠాన్‌కోట్ - జమ్ము-ఉధంపూర్

- శ్రీనగర్ - బారాముల్లా, భోగ్‌పూర్ సిర్వాల్ - పఠాన్‌కోట్, బతాలా - పఠాన్‌కోట్, పఠాన్‌కోట్ నుండి జోగిందర్ నగర్ విభాగాలు ఉన్నాయి. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కలగడమే కాక, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.

అంతేకాకుండా - తెలంగాణలోని చర్లపల్లి కొత్త టెర్మినల్ స్టేషన్‌ను కూడా ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే రాయగడ్ రైల్వే డివిజన్ భవనానికి శంకుస్థాపన చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని చర్లపల్లి నూతన టెర్మినల్ స్టేషన్‌ను 413 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశారు. దీనివలన సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే కు చెందిన రాయగడ రైల్వే డివిజన్ ఒడిశా, ఆంధ్రప్రదేశ్, సమీప ప్రాంతాలలో కనెక్టవిటీని మెరుగుపరుస్తుంది.

ఈ టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మోదీ, జమ్మూ-కశ్మీర్, తెలంగాణ , ఒడిశాలో రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం వల్ల పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభిస్తుందని , ఈ ప్రాంతాలలో సామాజిక-ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. "అభివృద్ధి చెందిన భారత్" అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోందని, ఇందుకు భారతీయ రైల్వేల అభివృద్ధి చాలా ముఖ్యమని అన్నారు. ఈనాడు మన దేశం 100 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ సాధించే దిశగా కొనసాగుతోందని మోదీ చెప్పారు.

ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జమ్మూ రైల్వే డివిజన్ ఏర్పాటు వల్ల జమ్మూ కాశ్మీర్‌లో కొత్త సౌకర్యాల అభివృద్ధికి, పర్యాటకానికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు.

- ఎన్ ఎస్ డి

**PREZ – early**

షెడ్యూల్డ్ తెగలతో సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి  ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు చెప్పారు. రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు - వివిధ రాష్ట్రాల పంచాయతీరాజ్ సంస్థలకు చెందిన షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళా ప్రతినిధులను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ మహిళా సాధికారత - భారత ప్రజాస్వామ్యానికి వెన్నెముక అని, రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించిందని ముర్ము అన్నారు.

\- ఎన్ ఎస్ డి

**REV. CHHATTISGARH-KILLED**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఈరోజు మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని పేల్చివేయడంతో డ్రైవర్ తో సహా ఎనిమిది మంది జవాన్లు మరణించారు. ఒక జవాన్ జాడ తెలియడం లేదు. బస్తర్ డివిజన్‌లోని కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి సమీపంలో ఈ ఘటన జరిగింది.  దంతేవాడకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ - డిఆర్‌జి కి చెందిన దాదాపు 9 మంది జవాన్లు వాహనంలో ఉన్నారు. జాయింట్ ఆపరేషన్ తర్వాత తిరిగి వస్తుండగా మావోయిస్టులు  కుత్రు - బెద్రే రహదారిపై ఈ దాడి చేశారు.  తిరుగుబాటుదారులు శక్తివంతమైన మందుపాతరను అమర్చి భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు.  ఇదిలావుండగా ఈ  పేలుడులో జవాన్లు మృతి చెందడం పట్ల హోంమంత్రి అమిత్ షా విచారం వ్యక్తం చేశారు.  సైనికుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు.  సైనికుల త్యాగం వృథా కాబోదని, 2026 మార్చి నాటికి భారత్ నుంచి నక్సలిజాన్ని పూర్తిగా అరికడతామని అమిత్ షా హామీ ఇచ్చారు.

\- ఎన్ ఎస్ డి

పంచాయత్ సే పార్లమెంట్

పంచాయత్ సే పార్లమెంట్ 2.ఓ కార్యక్రమాన్ని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్, సంవిధాన్ సదన్ లో ప్రారంభించారు. 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత

ప్రాంతాల నుంచి పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన సుమారు 500 మంది మహిళా ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. షెడ్యూల్ తెగల నుంచి పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఓంబిర్లా మాట్లాడుతూ పంచాయతీరాజ్ సంస్థల ద్వారా గ్రామాల అభివృద్ధిని సాధించి, స్వయం సమృద్ధ భారతదేశానికి పునాదులు వేస్తుందని అన్నారు. మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ మహిళలకు మరింత సాధికారత కల్పించేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు.

- ఎన్ ఎస్ డి

తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి రీజనల్ రింగ్ రోడ్డు మాదిరిగా రీజనల్ రైల్ రింగ్ ప్రాజెక్టును మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. 370 కిలోమీటర్ల రీజనల్ రింగు రోడ్డుకు కేంద్రం అనుమతులు మంజూరుచేసి టెండర్లను పిలిచిన సంగతి తెలిసిందే. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ – రీజనల్ రైల్ రింగు ప్రాజెక్టును మంజూరు చేస్తే తెలంగాణలోని 60 శాతం ప్రాంతం పట్టణ ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## GADKARI-'SURAKSHA RELOADED' EVENT

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్లను సురక్షితంగా మార్చాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ముంబైలో NHAI నిర్వహించిన “సడక్ సురక్ష అభియాన్ 2025” కార్యక్రమంలో మాట్లాడుతూ గడ్కరీ - గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిందని, ఆ ఏడాదిలో పాఠశాలలు, విద్యాసంస్థల్లో 10 వేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తల్లిదండ్రులను, చుట్టుపక్కల వారిని ప్రభావితం చేసే శక్తి పిల్లలకు ఉందని అంటూ - పిల్లలు నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేస్తే, వారు తమను తాము సురక్షితంగా ఉంచుకోవడమే కాకుండా ఇతరులను

రక్షించడంలో సహాయపడతారని గడ్కరీ పునరుద్ఘాటించారు.

- ఎన్ ఎస్ డి

## IMD-WEATHER (Take suitably with Fur Rev OVER ALL Weather)

దేశ ఉత్తర ప్రాంతంలో రానున్న 3, 4 రోజులలో దట్టమైన పొగమంచు అలుముకుంటుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లతో పాటు బీహార్, ఒడిశాలో ఈరోజు రాత్రి నుంచి 2 నుంచి 3 రోజుల పాటు ఇవే పరిస్థితులు నెలకొంటాయని ఆ శాఖ తెలిపింది. రాజస్థాన్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఈరోజు దట్టమైన పొగమంచు ఆవరిస్తుందని కూడా తెలిపింది. ఇదిలా ఉండగా, ఉత్తరాఖండ్, వాయువ్య ఉత్తరప్రదేశ్‌లో ఈరోజు ఉరుములు, వడగళ్లతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 3 రోజులలో పశ్చిమ హిమాలయ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ తగ్గే అవకాశం ఉందని పేర్కొంది.

కాగా తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతోంది. గత రాత్రి మెదక్ జిల్లాలో కనిష్ఠంగా 7.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని హైదరాబాద్ లోని వాతావరణకేంద్రం తెలిపింది. రానున్న 5 రోజుల్లో ఉదయం పూట అక్కడక్కడా పొగమంచు కురిసే అవకాశం ఉందని కూడా తెలిపింది. రానున్న 3 రోజుల్లో రాత్రిపూట సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

- ఎన్ ఎస్ డి

**EVE PM - RAILWAY PROJECTS**

Prime Minister Narendra Modi has said that the railways are undergoing a transformation with the promotion of Made in India. He said, Modern coaches are being developed for metros and railways. Mr Modi today inaugurated and laid the foundation stone of various railway projects through video conferencing. In a key move to further

boost connectivity in the region, the Prime Minister inaugurated the new Jammu Railway Division. He also laid the foundation stone of Rayagada Railway Division Building of East Coast Railway and inaugurated the Charlapalli New Terminal Station in Telangana. Prime Minister Modi underscored that the work on modern rail networks like the Dedicated Freight Corridor is progressing rapidly in the country. He said these special corridors will reduce pressure on the regular tracks and will also create more opportunities for high-speed trains. Mr Modi said, Stations are also being redeveloped, Solar panels are being installed at stations and One Station, One Product stalls are being set up at railway stations. He highlighted that all these initiatives are generating millions of new employment opportunities in the railway sector.

Prime Minister said the launch of rail infrastructure projects in Jammu-Kashmir, Telangana and Odisha will promote tourism and add to socio-economic development in these regions. He added that the last decade has been the decade of visible transformation of Indian railway and it has changed the image of the country. Mr Modi highlighted that the government is taking forward the development of railways on the four parameters of modernization of infrastructure, modern facilities to railway passengers, railway connectivity in every corner of the country and job creation and supporting industries. Mr. Modi said today India is close to 100 percent electrification of railway lines.

Prime Minister stated that Jammu and Kashmir is achieving new milestones in railway infrastructure, with the Udhampur - Srinagar -Baramulla rail line, which is being discussed all over the country today. Mr Modi said the completion of the Chenab Bridge, the world's highest railway arch bridge, will play a key role in connecting the region with the rest of India providing convenience to the people of Leh-Ladakh. Mr Modi highlightd that several railway projects worth over 70 thousand crore are ongoing in Odisha, along with the establishment of seven Gati Shakti cargo terminals, which are boosting trade and industry. Inaugurating the Charlapalli New Terminal Station in Telangana, Prime Minister Modi highlighted its potential to accelerate regional development by connecting to the Outer Ring Road.

**PREZ - early**

President Droupadi Murmu today stated that government is working for the upliftment of all sections of society, including Scheduled Tribes. Addressing women representatives belonging to Scheduled Tribes from the Panchayati Raj Institutions of different states at Rashtrapati Bhavan, President Murmu said women empowerment is the backbone of Indian democracy. She said that Constitution has provided equal rights to women.

**REV. CHHATTISGARH-KILLED**

Maoists today blew up a vehicle of a security force in Chhattisgarh's Bijapur district in which eight jawans and the vehicle driver were killed. The incident took place near Ambeli under Kutru police station in Bastar division. The officials confirmed nine casualties that included eight jawans and a driver.

**About 9 jawans of the District Reserve Guard- DRG from Dantewada were on board the vehicle and were returning after a joint operation when rebels ambushed the team on Kutru - Bedre road. One jawan is missing after the incident.** The rebels triggered a powerful landline mine blast and blew up the vehicle in which security personnel were travelling. The rebels opened fire after the blast on the security personnel.

**GADKARI-'SURAKSHA RELOADED' EVENT**

Union Minister for Road Transport and Highways, Nitin Gadkari, has urged students to adhere to traffic rules in order to make roads safer, not only for themselves but also for others. Addressing the 'Suraksha Reloaded' event of the Sadak Suraksha Abhiyaan 2025 by NHAI in Mumbai, Mr. Gadkari stated that the number of road accidents had increased in the past year and shared various statistics related to road accidents and their victims. He highlighted that 10,000 people had lost their lives in school and institutional areas over the past year. He emphasised that children have the power to influence their parents and those around them. Mr. Gadkari reiterated that if children pledge to abide by the rules, they will not only keep themselves safe but also help

protect others.

**IMD-WEATHER (Take suitably with Fur Rev OVER ALL Weather)**

The India Meteorological Department (IMD) has forecast dense to very dense fog conditions to continue over the Indo-Gangetic plains during next 3 to 4 days. The IMD said that these conditions will prevail during night and early morning hours in Bihar and Odisha today along with Uttar Pradesh, Punjab, Haryana and Chandigarh for the next 2 to 3 days. Dense Fog will likely be present over Rajasthan, Jharkhand, Gangetic West Bengal and Sikkim today. Meanwhile, the weather agency has also predicted rainfall with thunderstorm and hailstorm over Uttarakhand and northwest Uttar Pradesh today. Minimum temperatures are expected to fall by 3 to 5 degrees Celsius over the Western Himalayan Region during the next 3 days.

**TERMINAL:** Prime Minister Narendra Modi virtually inaugurated the state-of-the-art Cherlapally Railway Terminal today. The terminal was constructed at a cost of 413 crore rupees. The terminal is a significant milestone in Telangana's railway infrastructure development. The new terminal boasts modern facilities, including six escalators, seven lifts, separate waiting halls for men and women, a high-class waiting area, and an executive lounge. The first floor features a cafeteria, restaurant, and restrooms.